SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 179 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 09-10-2026

నానా పటేకర్ మరణవార్త

తెలిసి చింతిస్తున్నా



- పవన్ కల్యాణ్ పోలవరం పర్యటన మరోసారి వాయిదా
- గుండెపోటుతో మరణించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు, దర్శకుడు నానా పటేకర్ మృతిపట్ల జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం ప్రకటించారు.
- 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ... ప్రముఖ నటులు నానా పటేకర్ ఆకస్మిక మరణ వార్త తెలిసి చింతిస్తున్నట్లు తెలిపారు.

గుండెపోటుతో మరణించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు, దర్శకుడు నానా పటేకర్ మృతిపట్ల జనసేన అధినేత, మిగతా 2లో

- అమరావతి ఓఆర్ఆర్, పోలవరం బ్రిడ్జి.. కేంద్రానికి చంద్రబాబు కీలక విజ్ఞప్తులు
- ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ
- ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి పూర్తి సహకారం అందించాలని వినతి
- పోలవరం ప్రాజెక్టు వద్ద ఐకానిక్ వంతెన నిర్మించాలని ప్రతిపాదన
- రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి బీచ్ రోడ్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలని విజ్ఞప్తి
- ఏపీలోని కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రానికి వినతి పత్రం
- దక్షిణాది జోనల్ కౌన్సిల్ సమావేశం అంశాలపై ప్రస్తావన
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై ప్రత్యేకంగా విజ్ఞప్తి
- ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ.. పోలవరం, జలధారపై కీలక చర్చ
- ఢిల్లీ పర్యటనలో బిజీగా గడుపుతున్న చంద్రబాబు
- కీలక ప్రాజెక్టుల పురోగతిని సీఆర్ పాటిల్‌కు వివరించిన చంద్రబాబు
- అమరజీవి జలధారకు నిధులు ఇవ్వాలని విన్నపం

అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ..

పెండింగ్ అంశాలపై వినతి


CII పై మొదటి హక్కులు నాకే ఉంటాయి: చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశ మయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలకమైన పెండింగ్ అంశాలపై ఈ భేటీలో చర్చించారు. మిగతా 2లో

కూటమి ప్రభుత్వం యువత

భవిష్యత్తుతో ఆడుకుంటోంది



- గంజాయి నిర్మూలన హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీసిన శ్యామల
- టీవీ షోలపై కాకుండా గంజాయిపై దృష్టి పెట్టాలని హోంమంత్రికి హితవు
- రాష్ట్రంలో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయని ఆరోపణ

కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, రాష్ట్రంలో మాదకద్రవ్యాలను నియంత్రించడంలో మిగతా 2లో

మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం: ప్రధాని మోదీ

- దేశంలోని ప్రతీ జిల్లాకు 5జీ సేవలు విస్తరించాయన్న మోదీ
- మొబైల్ ఇంటర్నెట్ వేగం 2022తో పోలిస్తే 10 రెట్లు పెరిగిందని వెల్లడి
- డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతిక అంతరాలను తగ్గించామన్న ప్రధాని



భారత టెలికాం రంగం కేవలం నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో మిగతా 2లో

యుద్ధం తర్వాత చమురు ధరలు భారీగా తగ్గుతాయి

- ఇరాన్‌తో యుద్ధం.. చమురు ధరలపై ట్రంప్ సంచలన ప్రకటన
- ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగుస్తుందని ట్రంప్ ప్రకటన
- ఇరాన్‌కు అణ్వాయుధం దక్కనివ్వబోమని స్పష్టీకరణ



ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం త్వరలోనే ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. యుద్ధం ముగిసిన వెంటనే అంతర్జాతీయ మార్కెట్‌లో మిగతా 2లో

నాపై పోటీ చేసి గెలువు: కేటీఆర్‌కు

దానం నాగేందర్ సవాల్



- ఖైరతాబాద్ బరిలో దిగాలని కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్
- ఉప ఎన్నిక తమ ప్రభుత్వ పాలనకు రెఫరెండం అని వ్యాఖ్య
- ఇండియా కూటమి 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో కీలక వ్యాఖ్యలు

ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ బహిరంగ సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో తనపై పోటీ చేసి గెలవాలని, ఈ పోరులో తాడోపేడో తేల్చుకుందామని ఆయన వ్యాఖ్యానించారు హైదరాబాద్‌లో ఇండియా కూటమి చేపట్టిన మిగతా 2లో

- నానా పటేకర్ మృతి పట్ల సీఎం దిగ్భ్రాంతి
- ఓటు హక్కును హరించే కుట్ర
- రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి మోదీ, అమిత్ షాల అసహనానికి నిదర్శనం
- ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి
- పోలీస్‌స్టేషన్ వద్ద రాహుల్, ప్రియాంకలను కలిసేందుకు యత్నం
- అడ్డుకున్న పోలీసులు
- బాలీవుడ్ నటుడు, డైరెక్టర్ నానా పటేకర్ ఆకస్మిక మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
- హిందీ, మరాఠీ సినిమాల్లో తన విలక్షణమైన నటన, శక్తివంతమైన సంభాషణా శైలి, సహజమైన అభినయంతో నానా పటేకర్ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు.
- ఎన్నికల సంఘం , కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరుపై సీఎ రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్ర పన్నారని, ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోందని ఆయన ఆరోపించారు.
- రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును కొల్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మరిపడ్డారు.

ప్రధాని మోదీ కనుసన్నల్లో ఈసీ అధికారులు

పని చేస్తున్నారు


ఒక విలక్షణమైన ప్రతిభను సినీ ప్రపంచం కోల్పోయింది..



బాలీవుడ్ నటుడు, డైరెక్టర్ నానా పటేకర్ ఆకస్మిక మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హిందీ, మరాఠీ సినిమాల్లో తన విలక్షణమైన నటన, శక్తివంతమైన సంభాషణా శైలి, సహజమైన అభినయంతో నానా పటేకర్ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. నటుడిగా మాత్రమే కాకుండా దర్శకుడిగా, రంగస్థల కళాకారుడిగా కూడా ఆయన సినీ రంగానికి విశిష్టమైన సేవలందించారని గుర్తుచేసుకున్నారు. నానా పటేకర్ మరణంతో మిగతా 2లో

తీర్థం ఇస్తే తాగరు.. తాగినట్టు నటిస్తారు..

ఇదే వారు పాటించే సెక్యులరిజం



- త్వరలో కొత్త పార్టీ ప్రారంభిస్తా: విజయసాయిరెడ్డి
- కొందరికి తీర్థం ఇస్తే.. వేళ్ల సందుల నుంచి వదిలేస్తారన్న విజయసాయి
- వైసీపీ హయాంలో తిరుమల లడ్డూలో అక్రమాలు నిజమేనని వెల్లడి
- ఏపీలో తమ పార్టీ మూడో ప్రధాన శక్తిగా ఎదుగుతుందని ధీమా


మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇవాళ తిరుపతిలో మీడియా సమావేశం నిర్వహించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొందరు ఆలయాలకు వెళ్లినప్పుడు అర్చకులు తీర్థం ఇస్తే, తాగినట్లు నటిస్తూ వేళ్ల సందుల్లోంచి కిందకు వదిలేస్తారని, ఇదే వారు పాటించే సెక్యులరిజం అని ఆయన విమర్శించారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, తాను స్వచ్ఛమైన హిందువునని, ఇతర మతాల ప్రార్థనా స్థలాలకు కూడా వెళతానని అన్నారు. ఈ సందర్భంగా ఏపీలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఏకం చేసేలా తమ పార్టీ మిగతా 2లో

వైసీపీ అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా

అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు

స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అడ్డుకునే కుట్ర: అంబటి

- సీఎం, మంత్రి లోకేశ్ ఆదేశాలతోనే ఇదంతా జరుగుతోందని ఆరోపణ
- నామినేషన్లు తిరస్కరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరిక
- స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను నామినేషన్ దశలోనే అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆరోపించారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను నామినేషన్ దశలోనే అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆరోపించారు. రిజర్వేషన్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవసరమైన మిగతా 2లో

రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి



బీఆర్ఎస్ పోరుబాట.. ఈ నెల 14న సింగరేణి కార్మిక గర్జన సభ..
రైతులకు బేడీలా?: కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం
జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు

హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో సింగరేణి ప్రతిష్ట దిగజారుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. మిగతా 2లో

వ్యక్తులు కాదు, వ్యవస్థే ముఖ్యం:

ఐటీడీపీకి నారా లోకేశ్ దిశానిర్దేశం

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

- ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్షా సమావేశం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- వైసీపీ దుష్ప్రచారాన్ని టీటుగా తిప్పికొట్టాలని పిలుపు
- ఐటీడీపీ కమిటీలను త్వరగా నియమించాలని ఆదేశం



వ్యక్తులు కాదు, వ్యవస్థే ప్రధానమనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఐటీ వింగ్ (ఐటీడీపీ) పనిచేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, మిగతా 2లో

మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం: ప్రధాని మోదీ

మొబైల్ కనెక్టివిటీ ఒక కీలక శక్తిగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నేడు ఢిల్లీలో ప్రారంభమైన 10వ 'ఇండియా మొబైల్ కాంగ్రెస్' (ఐఎంసీ) 2026 సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. దశాబ్ద కాలంలో మొబైల్ ఫోన్లు సాధారణ కమ్యూనికేషన్ పరికరాల స్థాయి నుంచి సుపరిపాలనను అందించే ముఖ్యమైన సాధనాలుగా రూపాంతరం చెందాయని అన్నారు. 'మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు ఒక సాధనంగా మారింది' అని ఆయన పేర్కొన్నారు. భారత టెలికాం ప్రస్థానంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని గుర్తుచేశారు. ఇదే వేదికపై దేశంలో 5జీ సేవలను ప్రారంభించాం. 2023 నాటికి 5జీని దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో ముందడుగు వేశాం. ఈ రోజు దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరింది. ప్రస్తుతం దేశంలో 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం 10 రెట్లు పెరిగింది" అని ప్రధాని వివరించారు.ఒక దశాబ్దం క్రితం దేశంలో 'డిజిటల్ విభజన' ఒక పెద్ద సవాలుగా ఉండేదని, కొత్త సాంకేతికత కొందరికే దక్కేదని మోదీ గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొబైల్ ఫోన్‌ను కేంద్రంగా చేసుకుని డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. భారతీయులకు టెలికాం అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అంతకు మించి అని ఆయన అన్నారు.కోవిడ్ మహమ్మారి సమయంలో భారత డిజిటల్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయినప్పుడు కూడా, మన దేశంలో కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు డిజిటల్ మౌలిక సదుపాయాల వల్లే నిరంతరాయంగా పనిచేయగలిగాయని గుర్తుచేశారు. ఈ ఏడాది ఐఎంసీ థీమ్ 'సరిహద్దులు లేని విస్తరణ' అని, ఇది భారత టెలికాం, డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. అక్టోబర్ 7 నుంచి 10 వరకు జరగనున్న ఈ సదస్సును టెలికమ్యూనికేషన్స్ విభాగం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన దేశ, విదేశీ టెలికాం ఆపరేటర్లు, పరిశ్రమల అధిపతులు, నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులకు ప్రధాని స్వాగతం పలికారు.

యుద్ధం తర్వాత చమురు ధరలు భారీగా తగ్గుతాయి

చమురు ధరలు భారీగా పడిపోతాయని అంచనా వేశారు. ఇరాన్ అణ్వాయుధం పొందకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.టెక్సాస్‌లోని శాన్ ఆంటోనియోలో జరిగిన రిపబ్లికన్ పార్టీ ప్రచార సభలో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్ అణు ముప్పును ఎదుర్కొనేందుకు తమ ప్రభుత్వం తీసుకున్న సైనిక చర్యలను ఆయన సమర్థించుకున్నారు.అమెరికా సైనిక చర్యలు త్వరలో ముగిసే అవకాశం ఉందని ట్రంప్ సంకేతాలిచ్చారు. "మేం త్వరలోనే అక్కడి నుంచి బయటకు వస్తాం. ఆ తర్వాత చమురు ధరలు కిందకు పడిపోతాయి" అని అన్నారు. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగాయని అంగీకరించినా.. ఊహించినంతగా పెరగలేదని చెప్పారు.గత ప్రభుత్వాలు ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవడంలో విఫలమయ్యాయని ట్రంప్ విమర్శించారు. చాలా ఏళ్ల క్రితమే ఈ సమస్యను పరిష్కరించాల్సిందని పేర్కొన్నారు.ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని పొందనివ్వబోమని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌తో ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. తన ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ ఈ వ్యవహారంలో చర్చలు జరుపుతున్నారని తెలిపారు. అయితే యుద్ధం ముగియాలనే తొందరలో ఏదో ఒక ఒప్పందాన్ని అంగీకరించేందుకు తాను సిద్ధంగా లేనని ట్రంప్ స్పష్టం చేశారు.ఇరాన్ సంక్షోభం వల్ల ఇంధన ధరలు పెరగడంతో ద్రవ్యోల్బణం అధికంగా కనిపిస్తోందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ అన్నారు. యుద్ధం ముగిశాక ఇంధన సరఫరాలు మెరుగుపడతాయని, ద్రవ్యోల్బణం తగ్గడంతో పాటు రుణ వడ్డీ రేట్లు కూడా దిగివచ్చే అవకాశం ఉందని

నాపై పోటీ చేసి గెలువు: కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్

'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప ఎన్నికకు తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. 'దానం నాగేందర్ అంటేనే ఒక బ్రాండ్' అని ధీమా వ్యక్తం చేసిన ఆయన, ఈ ఉప ఎన్నిక తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఒక రెఫరెండంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపైనా దానం స్పందించారు. ప్రజల ఓటు హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని, ఆ అధికారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈ నిరసనలకు రాహుల్ గాంధీతో పాటు ఇండీ కూటమి నేతలు, యువత మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడటంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే జరగనున్న ఉప ఎన్నికలో విజయం సాధించి తీరుతామని దానం ధీమా వ్యక్తం చేశారు.

తీర్థం ఇస్తే తాగరు.. తాగినట్టు నటిస్తారు.. ఇదే వారు పాటించే సెక్యులరిజం

ఉంటుందని తెలిపారు. అధికార టీడీపీ కూటమి, ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ తర్వాత తమ పార్టీ మూడో ప్రధాన శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిలబడుతూ, ప్రభుత్వం, ప్రతిపక్షంపై నిర్మాణాత్మక విమర్శలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.తిరుమల లడ్డూ ప్రసాదం వివాదంపై కూడా సాయిరెడ్డి స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లడ్డూ తయారీలో అక్రమాలు జరిగాయని అంగీకరించారు. అయితే, ప్రసాదంలో జంతు కొవ్వు ఉందన్న ఆరోపణలను ఆయన గట్టిగా ఖండించారు. తాము కిలో నెయ్యిని రూ. 320-400 మధ్య కొంటే, ప్రస్తుత ప్రభుత్వం రూ. 658కి కొంటోందని, బహిరంగ మార్కెట్‌లో స్వచ్ఛమైన నెయ్యి ధర రూ. 1,000 పైనే ఉందని పేర్కొంటూ నెయ్యి నాణ్యతను ప్రశ్నించారు.కడప జిల్లాలోని కొన్ని ఆలయాల్లోకి ఇప్పటికీ దళితులను అనుమతించడం లేదని ఆరోపించిన ఆయన... తమ పార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వివక్ష చూపేవారికి కఠిన శిక్షలు, జైలు శిక్ష తప్పవని హెచ్చరించారు. ఏపీ రాజకీయ క్షేత్రంలో ఆసక్తికర మలుపులు చోటుచేసుకుంటున్నాయి. వైసీపీ మాజీ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి త్వరలోనే రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. అలాగే పలు అంశాలపై ఆయన ప్రసంగించారు.తిరుమల లడ్డూ తయారీలో అక్రమాలు జరిగిన విషయం వాస్తవమేనని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. లడ్డూ తయారీలో కల్తీ జరిగిన మాట నిజమేనని.. కానీ అందులో ఎలాంటి జంతు సంబంధమైన కొవ్వు పదార్థాలూ లేవని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కిలో నెయ్యి రూ.320 నుంచి 400 రూపాయలకే కొనుగోలు చేసిందని.. ప్రస్తుత ప్రభుత్వం కిలో రూ.658లకు కొనుగోలు చేస్తోందన్నారు. స్వచ్ఛమైన నెయ్యి ధర కిలోకి వెయ్యి రూపాయలకు పైగానే పలుకుతుండగా.. మరి వీరు వాడుతున్నది స్వచ్ఛమైన నెయ్యి ఎలా అవుతుందని ఆయన నిలదీశారు.కడపలో దళితులను ఆలయం లోపలికి కూడా రానివ్వడం లేదని విజయసాయి రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే దళితులపై వివక్ష చూపేవారిని కఠినంగా శిక్షిస్తామని.. వారిని జైలుకు పంపుతామన్నారు. కొత్తపార్టీ ద్వారా అన్ని మతాలు, కులాలను కలుపుకొనిపోతామని.. రాష్ట్రంలో ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీగా నిలుస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు కులమతాలను రాజకీయాలకు వాడుకోవద్దని ఆయన హితవు పలికారు.

నానా పటేకర్ మరణవార్త తెలిసి చింతిస్తున్నా

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం ప్రకటించారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ... ప్రముఖ నటులు నానా పటేకర్ ఆకస్మిక మరణ వార్త తెలిసి చింతిస్తున్నట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఎటువంటి పాత్రలోనైనా ఒదిగిపోయే నటుడు నానా పటేకర్ అని కొనియాడారు. 'క్రాంతివీర్' చిత్రంలో ఆయన నటన మరచిపోలేనిదన్నారు.పరిందా, ఖామోషీ, తిరంగా, అగ్నిసాక్షి, నటసామ్రాట్, అబ్ తక్ చప్పన్, అపహరణ్ లాంటి చిత్రాలు నానా పటేకర్ నట జీవితంలో కొన్ని మచ్చు తునకలుగా చెప్పుకొచ్చారు. భారత సైన్యంలోనూ గౌరవపూర్వక సేవలందించారని తెలిపారు. నానా పటేకర్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.కాగా.. ప్రముఖ నటుడు నానా పటేకర్ గుండెపోటుతో కన్నుమూశారు. గోవాలోని దోనా పౌలా ప్రాంతంలోని స్పృహతప్పి పడిపోయిన నానా పటేకర్‌ను కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా.. సుమారు 45 నిమిషాల పాటు వైద్యులు ఆయనకు సీపీఆర్ చేశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో తెల్లవారుజామున 5:20 గంటలకు గుండెపోటుతో నానా పటేకర్ మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. నానా పటేకర్ మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేపట్టాల్సిన పోలవరం ప్రాజెక్టు పర్యటన మరోసారి వాయిదా పడింది. అక్టోబర్ 9న పోలవరం వెళ్లాలని నిర్ణయించినప్పటికీ.. తాజాగా పర్యటన తేదీలో మార్పు చేశారు. ఈ నెల 12న పవన్ కల్యాణ్ పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. పర్యటనకు సంబంధించిన మార్పును అధికార వర్గాలు వెల్లడించాయి.

కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో ఆడుకుంటోంది

పూర్తిగా విఫలమైందని వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఎన్నికల సమయంలో గంజాయిని సమూలంగా నిర్మూలిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని శ్యామల అన్నారు. "హోంమంత్రి వంగలపూడి అనితకు టీవీ షోల టీఆర్పీలపై ఉన్న శ్రద్ధ గంజాయి కేసులను అరికట్టడంపై లేదు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గంజాయి లేకుండా చేస్తానన్న ఆమె సవాల్ ఏమైంది?" అని ఎద్దేవా చేశారు. కూటమి నేతలు ఆడుతున్నది యువత భవిష్యత్తును నాశనం చేసే 'టాక్సిక్ గేమ్' అని ఆమె ఆరోపించారు.రాష్ట్రంలో గంజాయి, లిక్విడ్ గంజాయి, ఎండీఎంఏ వంటి మాదకద్రవ్యాల విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని శ్యామల అన్నారు. ఇటీవల అనకాపల్లిలో రూ.3 కోట్ల విలువైన గంజాయి, అల్లూరి జిల్లాలో రూ.1.34 కోట్ల విలువైన లిక్విడ్ గంజాయి పట్టుబడటమే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో పోలీసుల కారులోనే గంజాయి దొరకడం సిగ్గుచేటని విమర్శించారు.ఈగల్' వెబ్‌సైట్ లెక్కల ప్రకారం రాష్ట్రంలో వేల కేసులు నమోదు చేసి, 6 లక్షల కిలోలకు పైగా గంజాయిని పట్టుకున్నారని... అలాంటప్పుడు గంజాయే లేదని ఎలా ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వాన్ని ఆమె నిలదీశారు. ఆపరేషన్ చైతన్య, గరుడ వంటి కార్యక్రమాలు విఫలమయ్యాయని, ప్రభుత్వం మాటలు చెప్పడం మాని చేతల్లో చూపించాలని హితవు పలికారు.కూటమి ప్రభుత్వం.. యువత భవిష్యత్తుతో ఆడుకుంటోందని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రధాని మోదీ కనుసన్నల్లో ఈసీ అధికారులు పని చేస్తున్నారు

భారతీయ సినీ ప్రపంచం ఒక విలక్షణమైన ప్రతిభను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, ప్రగాఢ సానుభూతిని, తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. ఇదిలా ఉంటే నానా పటేకర్ ఈరోజు ఉదయం 5గంటలకు గుండెపోటుతో మరణించారు. నానా పాటేకర్ గోవాలోని తన నివాసంలో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆయనను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ 45 నిమిషాల పాటు సీపీఆర్ చేసినప్పటికీ ఫలితంలేదని వైద్యులు వెల్లడించారు. ఆయన మరణంతో బాలీవుడ్‌లో ఒక్కసారిగా విషాదం నిండుకుంది.

ఎన్నికల సంఘం , కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరుపై సీఎ రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్ర పన్నారని, ప్రజల ఓటు హక్కును ఈసీ హరిస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన రాహుల్ గాంధీ ఉన్న పీఎస్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును కొల్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మరిపడ్డారు.దేశం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నిబంధనల పేరుతో అన్యాయంగా తొలగించిన ఓట్లన్నింటినీ మళ్లీ ఓటరు జాబితాల్లో చేర్చాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే వరకు ప్రభుత్వపరంగా, పార్టీపరంగా పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పారు. అదేవిధంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఆయనను వెంటనే రాజీనామా చేయించాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, వాళ్లే గద్దె దిగిపోవాల్సి వస్తుందని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరని సీఎం రేవంత్ రెడ్డి కామెంట్ చేశారు.దేశంలో పౌరుల ఓటు హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కుట్ర పన్నుతోందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ కనుసన్నల్లోనే ఎన్నికల సంఘం అధికారులు పనిచేస్తున్నా రని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో తప్పు లు చేసిన వారిని వదిలేసి, ఆ తప్పు లను సరిదిద్దాలని డిమాండ్ చేసిన రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లి కార్జున ఖర్గేలతో పాటు ఇండియా కూటమి నేతలను అరెస్టు చేయడం ప్రజా స్వామ్యాన్ని అపహా స్యం చేయడమేనని ఆగ్ర హం వ్యక్తం చేశారు. రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి మోదీ, అమిత్ షాల అసహ నానికి నిదర్శన మని విమర్శించారు. దేశంలో ప్రతిపక్ష నేతలపై ఇలాంటి దాడులు జరగ డం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అభి వర్ణి ంచారు. బుధవారం ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్‌చేస్తూ.. జంతర్‌మంతర్ వద్దకు బయలుదేరిన రాహుల్, ప్రియాంక తదితరు లను పోలీసులు అరెస్టు చేసి బారఖంబా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. కేరళ సీఎం వీడీ సతీషన్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలతో కలిసి వారిని కలిసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, ఖర్గేల అరెస్టు దారుణమని మండిపడ్డారు.

ప్రజలను రెండు వర్గాలుగా విభజించే యత్నం

దేశ ప్రజలను రెండు వర్గాలుగా విభజించేందుకు కేంద్రం ప్రమాదకర క్రీడకు తెరలేపిందని సీఎం విమర్శించారు. ఓటు హక్కు ఉన్నవారు, ఓటు హక్కు లేని పౌరులుగా దేశాన్ని విడగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకే సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వ్యవహరి స్తున్నారని, ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

'సైమన్ గో బ్యాక్' తరహాలోనే

నాడు స్వాతంత్ర్య పోరాటంలో 'సైమన్ గో బ్యాక్' ఉద్యమం ఏవిధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిందో, నేడు జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ చేస్తున్న ఈ ఆందోళన కూడా భవిష్యత్తులో నరేంద్ర మోదీని అధికారంలో నుంచి దించడానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్‌ను వాడుకుని ఓట్లను తొలగించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అప్రజాస్వామిక విధా నాలపై దీర్ఘకాలిక కార్యాచరణతో పోరాడతా మని, ప్రజలందరినీ ఏకం చేసి ఈ కుట్ర లను మూకుమ్మడిగా తిప్పికొడతామన్నారు.

అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ.. పెండింగ్ అంశాలపై వినతి

రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు, రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై కేంద్రం దృష్టి సారించాలని కోరుతున్నారు.ఈ సమావేశంలో ప్రధానంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టుపై చర్చ జరిగినట్లు తెలిసింది. ఇటీవల జరిగిన దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చిన విషయాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ బృహత్తర ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అమిత్ షాను ఆయన విజ్ఞప్తి చేశారు.జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించిన ఇతర అంశాల పురోగతిపై కూడా ఈ సందర్భంగా సమీక్ష జరిపినట్లు సమాచారం. రాష్ట్ర విభజన హామీలతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ అంశాలను పరిష్కరించడంలో కేంద్రం సహకరించాలని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాసేపటి క్రితం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కీలక జల ప్రాజెక్టుల పురోగతిని, నిధుల అవసరాన్ని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ముఖ్యంగా పోలవరం, జల్ జీవన్ మిషన్‌కు సంబంధించిన అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు.రాష్ట్రంలో రూ.30,000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ - అమరజీవి జలధార' పథకం వివరాలను చంద్రబాబు కేంద్ర మంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని 95 లక్షల గ్రామీణ కుటుంబాలకు గాను ఇప్పటికే 62 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని, ఈ కొత్త పథకం ద్వారా మరో 27 లక్షల కుటుంబాలకు నీటి కనెక్షన్లు అందించడమే లక్ష్యమని వివరించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు నిధులను సకాలంలో విడుదల చేయాలని కోరారు.అనంతరం పోలవరం ప్రాజెక్టు పురోగతిపై కూడా ఇరువురు నేతలు సమీక్షించారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో పనులు వేగంగా సాగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ప్రాజెక్టుకు నిధుల కొరత లేకుండా కేంద్రం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, దక్షిణాది రాష్ట్రాల్లోని ఐదు నదుల అనుసంధానం అంశంపై కూడా చర్చించినట్లు సమాచారం. రెండు రోజుల పర్యటన నిమిత్తం చంద్రబాబు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు, నిధులు, అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ ఆయన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా, రాజధాని అమరావతి అభివృద్ధికి గుండెకాయ వంటి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.దాదాపు 189 కిలోమీటర్ల పొడవుతో ప్రతిపాదించిన ఈ ఓఆర్ఆర్, రాజధాని ప్రాంత అభివృద్ధిలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో భవిష్యత్తులో పెరిగే రవాణా అవసరాలను తీర్చడంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని ఆయన కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడే మరికొన్ని కీలక ప్రాజెక్టులను కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్ర జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను అనుసంధానిస్తూ ఒక 'ఐకానిక్' వంతెన నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారులు, ఇతర వంతెనల నిర్మాణానికి సైతం కేంద్రం తోడ్పాటునందించాలని విన్నవించారు. రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి, పర్యాటక, పారిశ్రామిక కనెక్టివిటీని పెంచేందుకు బీచ్ రోడ్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని చంద్రబాబు కోరారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా తీరప్రాంత నగరాలు, ఓడరేవులు, పర్యాటక కేంద్రాల మధ్య అనుసంధానం మరింత మెరుగుపడుతుందని ఆయన వివరించారు.1995-96లో తాను సీఐఐని ప్రోత్సహించానని, ఇప్పుడు అందరూ హోస్ట్ చేస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో జరిగిన సీఐఐ సదస్సులో ఆయన పాల్గొన్నారు. 1895లో కోల్‌కతాలో CII ఏర్పాటైందని, సీఐఐ మొదటి హక్కులు తనకు ఉంటాయని చంద్రబాబు తెలిపారు. 1990లో ఐటీని అందిపుచ్చుకున్నామని, తద్వారా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు ఐటీ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకోవడం వల్ల తెలుగు రాష్ట్రాలకు భారీ ప్రయోజనం కలిగిందన్నారు. ప్రస్తుతం అదే తరహాలో డిజిటల్ టెక్నాలజీ, డేటా సెంటర్లు, ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థల విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను ముందంజలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు .పెట్టుబడిదారులకు అనుమతులు, ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా వ్యవస్థలను మరింత సరళీకృతం చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. గతంలో పెట్టుబడుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ విధానాన్ని మార్చుతున్నామని తెలిపారు. దాదాపు అన్ని ప్రక్రియలను ఆన్‌లైన్‌లోకి తీసుకువచ్చి వేగంగా అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో పాటు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, టెక్నాలజీ హబ్‌ల ఏర్పాటు ద్వారా ఏపీని దేశంలోనే ప్రముఖ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధిలో భారత్ మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

వైసీపీ అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు

ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందించకపోతే నామినేషన్లు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే అధికారులు సర్టిఫికెట్లు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని అంబటి ఆరోపించారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు తాజాగా మాట్లాడుతూ.. తహసీల్దార్లకు ఫోన్ చేసి ధ్రువపత్రాలు ఇవ్వొద్దని చెప్పే స్థాయికి చంద్రబాబు, లోకేశ్ దిగజారారని విమర్శించారు. ఈ వ్యవహారంపై కలెక్టర్‌ను కలిసి వెంటనే సర్టిఫికెట్లు జారీ చేయాలని విజ్ఞప్తి చేశామని, చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని చెప్పారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత గణనీయంగా పెరిగింది. అలాగే, వైఎ?స్సార్‌సీపీ ప్రజాదరణ పెరుగుతోంది. నిజాయితీగా ఎన్నికలు జరిగితే చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా ఓడిపోవడం ఖాయమని అన్నారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా నామినేషన్లు తిరస్కరిస్తే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.అలాగే, తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయ నిర్మాణం కోసం తమ ప్రభుత్వ హయాంలో రెండెకరాల భూమిని కేటాయించామని అంబటి తెలిపారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణం పూర్తయ్యే దశలో భవనాన్ని కూల్చివేశారని ఆరోపించారు. కోర్టు నోటీసు ఇవ్వాలని ఆదేశించినప్పటికీ వాటిని పట్టించుకోలేదని అన్నారు. ఆ స్థలాన్ని వెనక్కి తీసుకుంటామని తహసీల్దార్ నోటీసు ఇచ్చారని, స్మశానవాటిక కోసం భూమిని స్వాధీనం చేసుకుంటామని అందులో పేర్కొన్నారని తెలిపారు. ఇదే సమయంలో చంద్రబాబు నివాసానికి అనుమతులు లేవని తాము ఆరోపిస్తున్నప్పటికీ, ఆయన కోర్టును ఆశ్రయించి ఇంటి కూల్చివేతను అడ్డుకున్నారని విమర్శించారు. ఈ అంశంపైనా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు అంబటి రాంబాబు తెలిపారు. ప్రజలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను నామినేషన్ దశలోనే అడ్డుకునేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. రిజర్వేషన్ స్థానాల్లో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అధికారులు ఉద్దేశపూర్వకంగా జారీ చేయడం లేదని ఆయన విమర్శించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారని అంబటి ఆరోపించారు. తహసీల్దార్లకు ఫోన్ చేసి ధ్రువపత్రాలు ఇవ్వొద్దని చెప్పే స్థాయికి చంద్రబాబు, లోకేశ్ దిగజారారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంపై గుంటూరు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని, వెంటనే సర్టిఫికెట్లు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. సర్టిఫికెట్లు అందకపోవడం వల్ల నామినేషన్లు తిరస్కరణకు గురైతే ప్రజా ఉద్యమం చేపడతామని అంబటి హెచ్చరించారు.ఇదే సమయంలో, తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయం అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. గతంలో తమ ప్రభుత్వం పార్టీ కార్యాలయం కోసం రెండెకరాల భూమిని కేటాయించిందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణంలో ఉన్న భవనాన్ని కూల్చివేసిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ స్థలాన్ని శ్మశానవాటిక కోసం స్వాధీనం చేసుకుంటున్నట్లు తహసీల్దార్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. చంద్రబాబు నివాసానికి అనుమతులు లేవని ఆరోపణలు ఉన్నా, ఆయన కోర్టును ఆశ్రయించి కూల్చివేతను అడ్డుకున్నారని విమర్శించారు. ఈ అంశంపైనా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఐటీడీపీ ఒక వారధిగా నిలవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూనే, సోషల్ మీడియాలో ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను ఆధారాలతో సహా తిప్పికొట్టాలని స్పష్టం చేశారు.ఐటీడీపీ కమిటీల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని లోకేశ్ ఆదేశించారు. విభాగంలోని ప్రతి సభ్యుడిని 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని స్పష్టం చేశారు. పార్టీలోని ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఐటీడీపీ మరింత పటిష్ఠంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ముఖ్యనేత చింతకాయల విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.ఐ34 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని మంత్రి నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ.. నెల్లూరు మేయర్ అభ్యర్థిని వైసీపీ ప్రకటించిందంటే.. ఎంత అవగాహనారాహిత్యంలో ఉందో అర్థమవుతోందన్నారు. రిజర్వేషన్లు ఖరారు చేయకుండానే అభ్యర్థులను ఎలా ప్రకటిస్తామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై తాము చాలా స్పష్టంగా ఉన్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముకని చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టులో ఏం జరుగుతుందనేది రేపు(శుక్రవారం) తెలుస్తుందన్నారు.సుప్రీంకోర్టులో నిర్ణయం వెలువడిన వెంటనే షెడ్యూల్ వస్తుందని.. అక్టోబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికలు పూర్తైన తరువాత నియామక పదవులపై దృష్టి సారిస్తామన్నారు. కార్పొరేషన్ ఛైర్మన్ల పనితీరును సమీక్షించి రెన్యువల్ విషయం ఆలోచిస్తామని తెలిపారు. ఏదైనా స్థానిక ఎన్నికలు పూర్తైన తరువాతే నియామక పదవుల విషయం గురించి ఆలోచిస్తామన్నారు. తామైతే ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని.. రిజర్వేషన్లు రొటేషన్ కావాలి కదా అని అన్నారు. తప్పనిసరిగా రిజర్వేషన్లు రొటేషన్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.లక్ష్యాన్ని చేరుకోవాలంటే కడియం నర్సరీ రైతులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియపులంకలో బుధవారం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపట్టనున్న భారీ స్థాయి మొక్కల పెంపకం, సేకరణ కార్యక్రమాలపై నర్సరీ రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ "2026--27 ఆర్థిక సంవత్సరంలో సుమారు 10 కోట్ల మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 నుంచి 1,000 నర్సరీల వరకు అవసరమవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపునకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది. పట్టణాలు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతో పాటు ప్రభుత్వ శాఖల పరిధిలోని ఖాళీ స్థలాలను గుర్తించి విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నాం. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ భూములు, పట్టణాల్లోని ఓపెన్ స్పేస్‌లను సైతం హరిత ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

కాంగ్రెస్ నేతల అవినీతితో సింగరేణికి లాభాలు తగ్గిపోయాయని మండిపడ్డారు.సింగరేణి లాభాల్లో కార్మికులకు న్యాయమైన వాటా ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణిలో బొగ్గు ప్రొడక్షన్ పెరిగితే, కాంగ్రెస్ నేతల జోక్యంతో సింగరేణిలో ప్రొడక్షన్ తగ్గిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారురాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళన చేస్తున్నారు. దీనింతటికీ కారణం కాంగ్రెస్ పాలన. సింగరేణిని కుంభకోణాలు గనిని చేశారు' అంటూ ఆరోపించారు.ఈరోజు(గురువారం, అక్టోబర్8వ తేదీ) తెలంగాణ భవన్‌లో సింగరేణి నేతలతో హరీష్‌రావు సమావేశం నిర్వహించారు. సింగరేణి బొగ్గు నిల్వలు, థర్మల్ పవర్ ప్లాంట్ల విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై నేతలతో సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు.. సింగరేణి కార్మికుల సమస్యలపై కార్యాచరణను ప్రకటించారు. దీనిలో భాగంగా 14వ తేదీన సింగరేణి కార్మికుల గర్జన పేరుతో భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సింగరేణి కార్మిక గర్జన సభకు టిఆర్ఎస్ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు.గతంలో సింగరేణి బొగ్గు గనులను బీఆర్ఎస్ బృందం సందర్శించింది. థర్మల్ పవర్ ప్లాంట్లను బీఆర్ఎస్ బృందాలు ఇప్పటికే సందర్శించి అక్కడ సమస్యలు తెలుసుకున్నాయి. తాజాగా సింగరేణి నేతలతో సమావేశమైన హరీష్.. సింగరేణి సమస్యలపై పోరుబాట పట్టనున్నట్లు తెలిపారు. 14వ తేదీన సింగరేణి కార్మిక గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారుపంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు.'కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది" అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు."ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?" అని హరీశ్ రావు నిలదీశారు.

అక్రమ కేసులతో వైఎస్ఆర్సీపీ శ్రేణులు భయపడరు

కుట్ర రాజకీయాలను కూటమి ప్రభుత్వం మానుకోవాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ నేతలను భయభ్రాంతులకు గురి చేసేందుకు చంద్రబాబు కుట్రలు

ఎన్ని కుట్రలు చేసిన కర్నూలు మేయర్ పీఠం వైఎస్ఆర్సిపిదే..

వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వి విజయ మనోహరి





కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 08, (సీమకిరణం న్యూస్): అక్రమ కేసులపై వైఎస్ఆర్సీపీ భయపడదని రెట్టింపు ఉత్సాహంతో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని కూటమి కుట్ర రాజకీయాలను మానుకొవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ వి విజయమనుహరి అన్నారు. గురువారం కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో వైఎస్ఆర్సిపి నేతలకు నోటీసులు జారీ ఈ కార్యక్రమంలో ఎస్వీ విజయ మనోహరి, వైఎస్ఆర్సీపీ సిటి ప్రెసిడెంట్ అహ్మద్ అలీ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్వీ విజయ మనోహర్ మాట్లాడుతూ డీఎస్సీ ఉద్యోగాల భర్తీలో అవకతవకలు జరిగాయని బాధిత పక్షాన నిలబడి శాంతియుతంగా రాష్ట్ర ప్రభుత్వం పై నిరసన ర్యాలీ నిర్వహిస్తే తమపై అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు.రాష్ట్రంలో శాంతి భద్రతలకు కరువైందని ఎక్కడ చూసినా మహిళలపై దాడులు అత్యాచారాలు అకృత్యాలు పెరిగిపోయాయని వాటిని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. డీఎస్సీ అక్రమాలకు పై సిబిఐ విచారణ జరిపించాలని తాము డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన ర్యాలీలో పాల్గొంటే కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడి 53 మంది వైఎస్ఆర్సిపి శ్రేణులపై తప్పుడు కేసులు నమోదు చేయడం సరైనది కాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి గెలిచే అవకాశం లేదని వైఎస్ఆర్సీపీ గెలుపు తథ్యమని కొన్ని సర్వేలు చెబుతున్నాయని వాటికి భయపడి వైయస్సార్సీపి శ్రేణులపై ముందస్తుగానే పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ఎన్నికల్లో గెలవాలని కూటమి నేతలు ఆలోచిస్తున్నారని విమర్శించారు. ఈ అక్రమ కేసులకు వైఎస్ఆర్సీపీ నేతలు భయపడరని రెట్టింపు ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి కర్నూలు మేయర్ పీఠాన్ని ఈసారి కూడా కైవసం చేసుకుంటుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

2030 నాటికి టీబీ రహిత భారతే లక్ష్యం

యువత, ఎన్సీసీ క్యాడెట్లు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

టీబీ బాధితులకు పోషకాహార కిట్ల పంపిణీ









కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 08, (సీమకిరణం న్యూస్): 2030 సంవత్సరం నాటికి టీబీ (క్షయ) రహిత భారతదేశాన్ని సాధించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగానే జిల్లాలో విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నామని కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి స్పష్టం చేశారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నడ్డా వర్చువల్ విధానంలో ప్రారంభించిన 'జోష్' (జాయింట్ స్ట్రాడ్ ఫర్ హెల్త్) కార్యక్రమంలో మంగళవారం ఆమె పాల్గొన్నారు. కర్నూలు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం, టీబీ బాధితులకు కలెక్టర్ తన చేతుల మీదుగా పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.సిరి మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతోనే టీబీ రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. వ్యాధి నిర్మూలనలో యువతను భాగస్వాములను చేయాలని, బ్లాక్ స్థాయిలో ఎన్‌సీసీ క్యాడెట్లు, 'మై భారత్' వాలంటీర్లు చురుగ్గా పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా టీబీ లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనల మేరకు చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా పూర్తిగా వాడటం వంటి కీలక అంశాలపై ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరం ఉందన్నారు. టీబీ చికిత్స పొందుతున్న బాధితుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకే ఈ కిట్లను పంపిణీ చేస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 1200 మందికి ఈ కిట్లను అందజేశామని కలెక్టర్ వివరించారు.

అండగా నిలుస్తున్న 'గ్రీన్ కో' సంస్థ:

ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 'గ్రీన్ కో' సంస్థ కర్నూలు జిల్లాలో 455 మంది పేద క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని వారికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఇందులో భాగంగానే ఐదుగురు టీబీ బాధితులకు పోషకాహార కిట్లను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా.కామేశ్వర ప్రసాద్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డా.భాస్కర్, జిల్లా యువజన అధికారి ఐజయ్య, పల్మనాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.వేణుగోపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డా.మల్లికార్జున రెడ్డి, ఎన్‌సీసీ నోడల్ అధికారులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.20 కోట్ల విలువైన 589 మొబైల్ ఫోన్ల రికవరీ

బాధితులకు అందజేసిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

ఆరు విడతల్లో 3,670 ఫోన్లు రికవరీ..

మొత్తం విలువ రూ.7.36 కోట్లు









కర్నూలు క్రైమ్, అక్టోబర్ 08, (సీమకిరణం న్యూస్) : మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు కర్నూలు జిల్లా పోలీసులు శుభవార్త అందించారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన 6వ మొబైల్ రికవరీ మేళాలో 589 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితులకు అందజేశారు.

రికవరీ చేసిన ఫోన్ల మొత్తం విలువ సుమారు రూ.1.20 కోట్లు...!

ఇప్పటివరకు నిర్వహించిన ఆరు విడతల మొబైల్ రికవరీ కార్యక్రమాల్లో మొత్తం 3,670 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, వాటి విలువ సుమారు రూ.7.36 కోట్లు ఉంటుందని ఎస్పీ తెలిపారు.

పొరుగు రాష్ట్రాల నుంచి సైతం రికవరీ...!

కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు, జిల్లా ఐటీ కోర్ టీమ్, స్థానిక పోలీసుల సమన్వయంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుంచి కూడా మొబైల్ ఫోన్లను గుర్తించి కర్నూలుకు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. మొబైల్ ఫోన్ ప్రస్తుతం కేవలం ఆర్థిక విలువ కలిగిన వస్తువు మాత్రమే కాదని, అందులో బ్యాంకింగ్ వివరాలు, ఫోన్ నంబర్లు, ఫొటోలు, వీడియోలు, వ్యక్తిగత సమాచారం, జ్ఞాపకాలు ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు. ఫోన్ పోయినప్పుడు ఆర్థిక నష్టంతో పాటు బాధితులు మానసికంగా కూడా ఆందోళనకు గురవుతారని తెలిపారు. రికవరీలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

బాధితులకు తిరిగి చేరిన ఫోన్లు....!

జి.ఎస్. రవికుమార్ (ఫారెస్ట్ ఆఫీస్ ఏవో, కర్నూలు): కర్నూలులో పోగొట్టుకున్న ఫోన్‌ను హైదరాబాద్‌లో గుర్తించి కర్నూలు టూటౌన్ పోలీసులు రికవరీ చేశారు.

బి. శిరీష (పిఠాపురం): మంగళగిరిలో పోగొట్టుకున్న ఫోన్‌ను బెంగళూరులో గుర్తించి ఎమ్మిగనూరు రూరల్ పోలీసులు రికవరీ చేశారు.

ఎం. రంజిత్ (కడప): తమిళనాడులో పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి ఉలిందకొండ పోలీసులు రికవరీ చేశారు.

పి. సాంబశివుడు (కర్నూలు): కర్నూలులో పోయిన ఫోన్‌ను మహారాష్ట్రలో గుర్తించి కర్నూలు తాలూకా పోలీసులు రికవరీ చేశారు.

ఎన్. దానం (పేపర్ బాయ్, కర్నూలు): సి.క్యాంప్‌లో పోయిన ఫోన్‌ను తమిళనాడులో గుర్తించి కర్నూలు త్రీటౌన్ పోలీసులు రికవరీ చేశారు.

ఫోన్ పోతే వెంటనే సిఈఐఆర్ లో నమోదు చేయాలి...!


మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగతనానికి గురైనా ప్రజలు ఆందోళన చెందకుండా కేంద్ర ప్రభుత్వం అందించిన సిఈఐఆర్ పోర్టల్‌లో వెంటనే మొబైల్ ఐ ఎం ఈ ఐ నంబర్, ఇతర వివరాలను నమోదు చేసుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. సిఈఐఆర్లో నమోదు చేసిన వివరాల ఆధారంగా పోలీసులు మొబైల్‌ను ట్రాక్ చేసి రికవరీ చేసేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఫోన్ పోయిన వెంటనే ఆలస్యం చేయకుండా సిఈఐఆర్ లో వివరాలు నమోదు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐలు మధుసూదన్ రావు, శివశంకర్, సైబర్ ల్యాబ్ ఎస్ఐలు వెంకట మోహన్, ఆశాలత, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.


ఆపరేషన్ థియేటర్లలో ఆకస్మిక తనిఖీలు


రోగులకు వైద్య సేవల్లో అంతరాయం లేకుండా చర్యలు

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు

కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు







కర్నూలు వైద్యం , అక్టోబర్ 08,(సీమకిరణం న్యూస్): కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె నేపథ్యంలో కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు ఆసుపత్రిలోని వివిధ ఆపరేషన్ థియేటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కాంట్రాక్ట్ సిబ్బంది సమ్మెలో ఉన్నందున.. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ సిబ్బంది విధుల్లో ఉన్నారో లేదో ఆయన స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా ఆపరేషన్ థియేటర్లలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది విధులకు హాజరయ్యారా? రోగులకు అవసరమైన సేవలు సక్రమంగా అందుతున్నాయా? అనే అంశాలను ఆయన నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె కారణంగా ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. అత్యవసర వైద్య సేవలు, ఆపరేషన్లు నిరంతరాయంగా కొనసాగేలా సిబ్బంది, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

కర్నూలు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన పత్తికొండ నూతన డీఎస్పీ వంశీధర్ గౌడ్



కర్నూలు క్రైమ్, అక్టోబర్ 08, (సీమకిరణం న్యూస్): పత్తికొండ నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వంశీధర్ గౌడ్ గురువారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నూతన డీఎస్పీ వంశీధర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, నేరాల నియంత్రణలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించినట్లు తెలిపారు. పత్తికొండ సబ్ డివిజన్‌లో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు పోలీసు అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తానని డీఎస్పీ వంశీధర్ గౌడ్ తెలిపారు.

ఏనుగుమరి గ్రామంలో

సీఐ వెంకటరామి రెడ్డి పర్యటన





ప్యాపిలి అక్టోబర్ 08 (సీమ కిరణం న్యూస్) : ప్యాపిలి మండలంలోని ఏనుగుమరి గ్రామంలో సీఐ వెంకటరామి రెడ్డి పర్యటించి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు.

డీఐజీ, ఎస్పీలను కలిసిన నూతన ఆదోని ఏఎస్పీ జయ శర్మ

శాంతిభద్రతల పరిరక్షణపై ఉన్నతాధికారుల దిశానిర్దేశం





కర్నూలు క్రైమ్, అక్టోబర్ 08,(సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా ఆదోని ఏఎస్పీగా నూతనంగా నియమితులైన జయ శర్మ గురువారం కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో గ్రేహౌండ్స్‌లో అసాల్ట్ కమాండర్‌గా విధులు నిర్వహించిన జయ శర్మ, ఇటీవల ఆదోని ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఆయన కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్‌ను, అలాగే కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్.. నూతన ఏఎస్పీ జయ శర్మకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదోని సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులందరితో సమన్వయంతో పనిచేయాలని ఆయనకు సూచించారు.

ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెంట నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బిజీ బిజీ..








కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 08, (సీమకిరణం న్యూస్) : ఢిల్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం పలు సమావేశాలు, పలువురు కేంద్ర మంత్రులతో బిజీ బిజీగా పాల్గొన్నారు. ఢిల్లీలో జరిగిన సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు -కర్టెన్ రైజర్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పియూష్ గోయల్, సీ ఐ ఐ అధ్యక్షులు ముకుందన్, సీ ఐ ఐ డి జీ చంద్రజిత్ బెనర్జీ, వివిధ రంగాలకు, పరిశ్రమలకు చెందిన ప్రతినిధుల సమావేశంలో సీఎం చంద్రబాబు వెంట నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ లో ఎన్. ఎమ్. ఎమ్.ఎస్ ఉచిత పుస్తకాల పంపిణీ



డోన్ టౌన్, అక్టోబర్ 08,(సీమ కిరణం న్యూస్): స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే ఎన్. ఎమ్. ఎమ్.ఎస్ ఉపకార వేతన పరీక్షకు ఉపయోగపడే పుస్తకాలను డోన్ డివిజన్ ఉప విద్యాధికారి వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థినీ,విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తకాలు ఉపయోగించుకొని బాగా చదివి పరీక్షలలో ఫలితాలు సాధించి ఉపకార వేతనాలను పొందాలని కోరారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బి మాణిక్యం శెట్టి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అయిన కె ఎస్ లక్ష్మణరావు గారు రాష్ట్రంలో ఉపకార వేతన పరీక్షలకు సిద్ధం అవుతున్న పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా అందజేయుచున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ మండల విద్యాధికారి రఘునాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తకాలను ఉపయోగించుకుని ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com

ఘనంగా కేంద్రీయ విద్యాలయం మొదటి వార్షికోత్సవం



డోన్ టౌన్, అక్టోబర్ 08,(సీమ కిరణం న్యూస్): స్థానిక కేంద్రీయ విద్యాలయ (కేవీ) పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను మరియు పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలను డోన్ ఆర్డీఓ నరసింహులు రిబ్బన్ కత్తిరించి ఎంతో వైభవంగా ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ నరసింహులు మాట్లాడుతూ.. నేటి ఆధునిక విద్యా విధానంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో కీలకమని, నూతన కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ విజ్ఞానం మరింత మెరుగ్గా అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయం నాణ్యమైన విద్యను అందించడంలో ఎప్పుడూ ముందుంటుందని, మొదటి ఏడాదిలోనే విద్యా ప్రమాణాలతో పాటు ఇలాంటి వసతులు కల్పించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఈ వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. మొదటి వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శేష సాయి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

శక్తి యాప్ పై మహిళలకు అవగాహన




డోన్ టౌన్, అక్టోబర్ 08,(సీమ కిరణం న్యూస్): డోన్ సబ్ డివిజనల్ శక్తి టీం ఎస్సీ సునీల్ శరన్, డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డోన్ టౌన్ సి ఐ ఇంతియాజ్ భాషా ఆధ్వర్యంలో డోన్ కొత్తపేటలో మహిళలకు శక్తి యాప్ గురించి వివరించి నేడు మహిళలపై సమాజంలో జరిగే అత్యాచారాల గురించి తెలిపి ఎవరైనా మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించినను వెంటనే విమర్జెన్సీ కాల్ 112,100 కు ఫోన్ చేయవలెనని చెప్పి చిన్న పిల్లల పైన మరియు బాల్యవివాహాలు జరిగినట్లు తెలిసినచో 1098 కు ఫోన్ చేయవలెనని సైబర్ నేరములు జరిగిన 1930 కి ఫోన్ చేసి కంప్లైంట్ చేయవలనని ఏపీకే ఫైల్స్ మరియు ఫేక్ మెసేజెస్ వస్తే వాటిని ఓపెన్ చేయరాదని తెలిపి అవగాహన కల్పించారు.

భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి ఫ్రిడ్జ్ ఏర్పాటు...



నెల్లూరు, ఆత్మకూరు,ఏఎన్‌పేట అక్టోబర్ 8 (సీమ కిరణం న్యూస్): ఏఎన్‌పేట మండల కేంద్రం (రహమతాబాద్)లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖ్వాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గాకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి ఫ్రిడ్జ్‌ను ఏర్పాటు చేశారు. దర్గా వక్ఫ్ బోర్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ త్రాగునీటి ఫ్రిడ్జ్‌ను దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ గురువారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం కామారెడ్డికి చెందిన భక్తుడు మొహమ్మద్ ఖుర్రం భక్తుల సౌకర్యార్థం లక్ష రూపాయలు వెచ్చించి ఈ త్రాగునీటి ఫ్రిడ్జ్‌ను దర్గాకు బహూకరించారు. ఫ్రిడ్జ్ ప్రారంభించిన అనంతరం ఈవో భక్తులకు చల్లటి త్రాగు నీటిని భక్తులకు పంపిణీ చేశారు. దర్గాకు నిత్యం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుండటంతో వారి సౌకర్యార్థం త్రాగునీటి ఫ్రిడ్జ్‌ను ఏర్పాటు చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని దర్గా ఈవో పేర్కొన్నారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా ఫ్రిడ్జ్‌ను బహూకరించిన కామారెడ్డి భక్తుడు ఖుర్రంకు దర్గా ఈవో సిబ్బంది భక్తులు అభినందించారు. దర్గా అభివృద్ధికి ఇతర భక్తులు ఇలాగే ముందుకు రావాలని ఈవో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్గా అకౌంటెంట్ షేక్ ఖాజా హుస్సేన్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.....

ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన సూఫీ స్వామి



నెల్లూరు, ఆత్మకూరు ఏఎన్ పేట,అక్టోబర్ 8 (సీమ కిరణం న్యూస్): జామా మసీద్ నిర్వాహకులు గౌస్ ఏ పాక్ నిషాన్ ముబారక్ ,గుల్షన్ ఏ రఫాయి సజ్జద నసీన్ అల్లామా సయ్యద్ ఆఫ్షర్ రఫాయి ఏ ఎస్ పేట ఎస్సై జిలాని భాష ను మర్యాదపూర్వకం గా కలిశారు. చెప్పవే పోలీస్ స్టేషన్లో గురువారం ఉదయం ఎస్ఐ ను కలిసి పలు విషయాలు చర్చించారు.శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. పలు అంశాలను ఎస్సై కి తెలియజేశారు. ఇటీవల శ్రీ హజరత్ వారి 253 గంధ మహోత్సవం సందర్భంగా తరలివచ్చిన లక్షలాదిమంది భక్తులకు పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు నిర్వహించేందుకు ఎస్సై జిలాని భాష కృషి చేశారని ఈ సందర్భంగా సూఫీ స్వామి విలేకరులకు తెలియజేశారు. అందుకు ఆయనను అభినందిస్తున్నామని తెలిపారు. ఆధ్యాత్మికత ఉట్టిపడే ఏఎస్ పేటలో ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీస్ అధికారులు కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

సుందర్ నగర్ లో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం..



నెల్లూరు ఆత్మకూరు అక్టోబర్ 8 సీమకిరణం ప్రతినిధి : ఆత్మకూరు పట్టణంలోని సుందర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం అంగన్వాడీ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా ఆకర్షణీయంగా నిర్వహించారు. పోషణ్ మాసోత్సవం, అంగన్వాడీ ఉత్సవం చివరి రోజైన గురువారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పి. సునీలత పర్యవేక్షణలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. కస్తూరి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్త పి.రాధ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాన్ని ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ పరిధిలోని లబ్ధిదారులు అందర్నీ ఆహ్వానించి అవగాహన సదస్సు కూడా ఏర్పాటు చేశారు. పౌష్టికాహార ప్రదర్శనను ఏర్పాటు చేసి పౌష్టికాహారం గురించి సూపర్వైజర్ కస్తూరి వివరించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా లభించే సేవలను కస్తూరి వివరించారు. పోషణ్ మాసోత్సవంలో భాగంగా పౌష్టికాహారం గురించి పౌష్టిక ప్లేట్ తయారీ గురించి ఆమె అందరికీ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ కస్తూరి, అంగన్వాడీ కార్యకర్త పి.రాధ, సహాయకురాలు లక్ష్మీదేవి లను శాలువలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. పౌష్టికాహారం,ఆరోగ్య జాగ్రత్తల గురించి ఆరోగ్యశాఖ హెచ్‌ఈవో సిద్ధం సుధాకర్,ఎంఎల్ హెచ్‌పి పార్వతమ్మ అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నూర్జహాన్, ఆశా కార్యకర్తలు వై పద్మజా, వరలక్ష్మి ఆత్మకూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, పలువురు మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు....

షబానా పర్వీన్ సేవలు భేష్ : జయప్రకాష్ , రమాదేవి



నెల్లూరు సిటీ, అక్టోబర్ 08, (సీమకిరణం న్యూస్): ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి, చదువు పూర్తి చేసుకొని, వివాహం అనంతరం విదేశాల్లో స్థిరపడి, నేడు మళ్ళీ స్వదేశానికి తిరిగి వచ్చి, తన పిల్లలు, కుటుంబంతో కలిసి పుట్టిన గడ్డపై ఎనలేని సేవలను అందిస్తున్న లబ్బైక్ హజ్ అండ్ ఉమ్రా టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత్రి సయ్యద్ షబానా పర్వీన్ సేవలు భేషుగ్గా ఉన్నాయని సీనియర్ జర్నలిస్ట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు జయప్రకాష్, ప్రముఖ న్యాయవాది రమాదేవి పేర్కొన్నారు. గురువారం నెల్లూరు నగరములో స్థానిక పాత 48,కొత్త 64వ డివిజన్ నందు నిరాశ్రయుల కేంద్రములో షబానా పర్వీన్ పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జయప్రకాష్,రమాదేవిలు మాట్లాడుతూ,ఒక మహిళా తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని,అది షబానా పర్వీన్ మరింతగా రుజువు చేస్తుందని,ఓవైపు ఇల్లు,పిల్లలు,కుటుంబం,మరోవైపు వ్యాపార రంగంలో ట్రావెల్స్ బిజినెస్ చూసుకుంటేనే మరోపక్క్ తమమంచి మనసుతో పదిమందికి ఉపయోగపడాలనే గొప్ప సంకల్పంతో,తన సంపాదనలో కొంత భాగం పేదలకు ఖర్చుచేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమములో షబానా పర్వీన్ కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

ఉడుములపాడు గ్రామ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల





డోన్ టౌన్, అక్టోబర్ 08,(సీమ కిరణం న్యూస్): డోన్ మండలంలోని ఉడుములపాడు గ్రామ చెరువును డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. చెరువు పరిస్థితి, నీటి లభ్యత, రైతులకు ఉపయోగకరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానికులతో చర్చించారు.రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

వాట్సాప్‌లో అదిరిపోయే కొత్త ఫీచర్..

ఇక కాంటాక్ట్స్ కోసం వెతకాల్సిన పనిలేదు! బర్త్‌డే అలర్ట్స్ కూడా..



వాట్సాప్ యూజర్ల కోసం మరో కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చేందుకు మెటా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొత్త జశీఖ్ఘుఖీం ఘుఎ ద్వారా కాంటాక్ట్స్‌ను త్వరగా సెర్చ్ చేయడంతో పాటు ఆన్‌లైన్‌లో ఉన్నవారిని, బర్త్‌డే రిమైండర్లను ఒకే చోట చూసే అవకాశం ఉండొచ్చు. వాట్సాప్ యూజర్ల కోసం మరో కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చేందుకు మెటా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. యూజర్లు తమ కాంటాక్ట్స్‌ను మరింత సులభంగా వెతికి, నిర్వహించుకునేలా ప్రత్యేకంగా జశీఖ్ఘుఖీం ఘుఎను అందుబాటులోకి తీసుకురావడానికి వాట్సాప్ పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త ట్యాబ్‌లో ఆన్‌లైన్‌లో ఉన్న కాంటాక్ట్స్, పుట్టినరోజు రిమైండర్లు వంటి పలు వివరాలను ఒకే చోట చూడొచ్చు. టెక్ న్యూస్ వెబ్‌సైట్ ఖౌఁదీఖ్ఘుఁ×అటశీ నివేదిక ప్రకారం.. ఆండ్రాయిడ్ యాప్ కోసం వాట్సాప్ ప్రస్తుతం ఈ కొత్త జశీఖ్ఘుఖీం ఘుఎను అభివృద్ధి చేస్తోంది. అయితే ఇది ఇంకా డెవలప్‌మెంట్ దశలోనే ఉంది. ప్రస్తుతం బీటా టెస్టర్లకు కూడా ఈ ఫీచర్ అందుబాటులోకి రాలేదు.

ఒకే చోట కాంటాక్ట్స్

కొత్త జశీఖ్ఘుఖీం ఘుఎలో వాట్సాప్ కాంటాక్ట్స్ అన్నింటినీ ఒకే స్క్రీన్‌పై చూడొచ్చని తెలుస్తోంది. ఇందులో పైభాగంలో ప్రత్యేకమైన శాఖుతీఎష్ఠ ఖీఘతీ ఉంటుంది. దీని ద్వారా పేరు, ఫోన్ నంబర్ లేదా యూజర్‌నేమ్ ఆధారంగా కాంటాక్ట్స్‌ను త్వరగా వెతుక్కోవచ్చు. కాంటాక్ట్ లిస్ట్‌ను యూజర్లు తమకు నచ్చిన విధంగా కూడా అమర్చుకునే అవకాశం ఉండొచ్చు. ౌఖీఅజఙ్ఘఅ ఆప్షన్‌ను ఎంచుకుంటే ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఉన్న కాంటాక్ట్స్ ముందుగా కనిపిస్తాయి. అదే ౌశ్రీజూష్ణుఎవీఅఘ్ఘిశ్రీ ఆప్షన్‌ను ఎంచుకుంటే పేర్ల అక్షరక్రమం ఆధారంగా కాంటాక్ట్స్ కనిపిస్తాయి.

ఆన్‌లైన్‌లో ఎవరు ఉన్నారో తెలుసుకోవచ్చు

ఈ కొత్త ట్యాబ్‌లో కాంటాక్ట్ ప్రొఫైల్ ఫొటో పక్కన గ్రీన్ డాట్ కనిపించే అవకాశం ఉంది. దీని ద్వారా ఆ వ్యక్తి ప్రస్తుతం వాట్సాప్‌లో ఆన్‌లైన్‌లో ఉన్నారా లేదా అనేది సులభంగా తెలుసుకోవచ్చు. అయితే ఇది పూర్తిగా యూజర్ ప్రైవసీ సెట్టింగ్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఎవరైనా తమ ౌఅశ్రీఅఅవ ్ౕఘబంను ఇతరులకు కనిపించకుండా సెట్ చేసుకుంటే వారి ప్రొఫైల్‌పై గ్రీన్ డాట్ కనిపించదు. అలాగే ౌఖీర్ ౌవవఅ స్టేటస్‌ను దాచిన కాంటాక్ట్స్‌ను ఇటీవల యాక్టివిటీ ఆధారంగా గుర్తించే అవకాశం ఉండదు.

పుట్టినరోజు రిమైండర్లు కూడా!

జశీఖ్ఘుఖీం ఘుఎలో మరో ఆసక్తికరమైన ఫీచర్‌గా దీఅతీష్ట్రఘుఅ =వఎఅఅనవతీం ఉండనున్నట్లు సమాచారం. ఒక కాంటాక్ట్‌కు ఆ రోజు పుట్టినరోజు ఉంటే.. వారి పేరుతో పాటు కేక్ ఎమోజీ, "దీఅతీష్ట్రఘుఅ ్శీఘుఅ" అనే లేబుల్ కనిపించవచ్చు. దీంతో ప్రత్యేకంగా ఆ వ్యక్తి చాట్‌ను వెతకాల్సిన అవసరం లేకుండానే జశీఖ్ఘుఖీం ఘుఎ నుంచే పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పేందుకు సంభాషణను ప్రారంభించవచ్చు.


వీఖీ్ఘ ౌ×, ×అజఙ్ఘవ ఘ ఖీతీఅవఅఎ కూడా


కొత్త జశీఖ్ఘుఖీం ఘుఎలో కాంటాక్ట్స్‌తో పాటు ఇతర షార్ట్‌కట్స్ కూడా ఉండే అవకాశం ఉంది. కాంటాక్ట్ లిస్ట్ కింద వీఖీ్ఘ ౌ×ను యాక్సెస్ చేసేందుకు లింక్ ఉండొచ్చని సమాచారం. అలాగే చివర్లో "×అజఙ్ఘవ ఘ తటీఅవఅఎ" ఆప్షన్ ఉండవచ్చు. ఈ ఆప్షన్ ద్వారా ఇంకా వాట్సాప్ ఉపయోగించని వ్యక్తులకు ఆహ్వాన లింక్‌ను పంపే అవకాశం ఉంటుంది.

ప్రైవసీ సెట్టింగ్స్‌కు అనుగుణంగానే..

వాట్సాప్‌లో ఇప్పటికే ఉన్న ప్రైవసీ నియమాలను కొత్త జశీఖ్ఘుఖీం ఘుఎ కూడా అనుసరించనున్నట్లు తెలుస్తోంది. అంటే యూజర్ తన ౌఅశ్రీఅఅవ ్ౕఘబం లేదా ౌఖీర్ ౌవవఅ వివరాలను దాచుకుంటే.. కొత్త ట్యాబ్‌లో కూడా ఆ సమాచారం ఇతరులకు కనిపించదు. ప్రస్తుతం ఈ జశీఖ్ఘుఖీం ఘుఎ ఫీచర్ ఆండ్రాయిడ్ కోసం అభివృద్ధి దశలో ఉంది. బీటా వెర్షన్‌లో కూడా ఇంకా అందుబాటులోకి రాలేదు. భవిష్యత్తులో వాట్సాప్ విడుదల చేసే అప్‌డేట్ ద్వారా ఈ ఫీచర్ యూజర్లకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే అధికారిక విడుదల తేదీపై ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు.

పండగ రద్దీకి దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్..
ఈ ప్రాంతాలకు స్పెషల్ ట్రైన్స్..!





दक्षिण मध्य रेलवे | दक्षिण मध्य रैल्वे | South Central Railway
प्रेस विज्ञप्ति | పత్రికా ప్రకటన | Press Release

PR No. 426 Dt: 7th October, 2026

Festival Special Trains between various Destinations

In order to clear extra rush of passengers during festival Season, Railways to run of special trains between Bengaluru Cantt. – Bidar - Bengaluru Cantt. & Yesvantpur – Saharsa – Yesvantpur as detailed below:-

Sl. No	Tr.No.	From-To	Days of Run	Date of Journey	No. of Services
1	06589	Bengaluru Cantt. – Bidar	Fri	09.10.2026 & 16.10.2026	02
2	06590	Bidar – Bengaluru Cantt.	Sat	10.10.2026 & 17.10.2026	02
3	06581	Yesvantpur – Saharsa	Sun	11.10.2026 to 29.11.2026	08
4	06582	Saharsa – Yesvantpur	Wed	14.10.2026 to 02.12.2026	08

Train No. 06589 / 06590 Bengaluru Cantt. – Bidar – Bengaluru Cantt. Special Trains:

These special trains will stop at Yelahanka, Hindupur, Dharmavaram, Anantapur, Guntakal, Adoni, Mantralayam Rd, Raichur, Krishna, Yadgir, Wadi, Shahabad, Kalaburagi and Humnabad stations in both the directions. These special trains will consist of 2AC, 3AC, Sleeper and General Second Class Coaches.

Train No. 06581 / 06582 Yesvantpur – Saharsa – Yesvantpur Special Trains:

These special trains will stop at Yelahanka, Hindupur, Dharmavaram, Anantapur, Gooty, Dhone, Kurnool City, Mahbubnagar, Kacheguda, Kazipet, Ramagundam, Balharshah, Nagpur, Itarsi, Pipariya, Narsinghpur, Madan Mahal, Katni, Satna, Manikpur, Prayagraj Chheoki, Mirzapur, Pt. DD Upadhyaya, Buxar, Ara, Danapur, Patliputra, Sonpur, Hajipur, Muzaffarpur, Samastipur, Hasanpur Road, Salauna, Khagaria, Mansi and Simri Bakhtiyarpur stations in both the directions. These special trains will consist of 1AC, 2AC, 3AC, Sleeper and General Second Class Coaches.

A.Sridhar
Chief Public Relations Officer
South Central Railway

పండగల సీజన్‌లో ఇండియన్ రైల్వే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని పలు రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మరి పండగ సీజన్‌లో ఏయే ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు ఉన్నాయో తెలుసుకుందాం. రాబోయే పండుగల సీజన్ దృష్ట్యా ప్రయాణికుల అదనపు రద్దీని నివారించడానికి దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. బెంగళూరు కంట్ -- బీదర్, యశ్వంత్‌పూర్ -- సహర్స మార్గాల్లో పండుగ ప్రత్యేక రైళ్లను (ఖీవర్అఙ్ఘుశ్రీ రాజూవఎఙ్ఘుశ్రీ ఎఙ్ఘుఅఅం) నడుపనున్నట్లు అధికారిక ప్రకటనలో తెలిపింది.

ప్రత్యేక రైళ్ల పూర్తి వివరాలు:

క్రమ సంఖ్య	రైలు సంఖ్య	మార్గం (ఎక్కడి నుండి -- ఎక్కడికి)	సర్వీస్ రోజులు	ప్రయాణ తేదీలు	మొత్తం సర్వీసులు
1	06589	బెంగళూరు కంట్ -- బీదర్	శుక్రవారం	09.10.2026, 16.10.2026	02
2	06590	బీదర్ -- బెంగళూరు కంట్	శనివారం	10.10.2026, 17.10.2026	02
3	06581	యశ్వంత్‌పూర్ -- సహర్స	ఆదివారం	11.10.2026 నుండి 29.11.2026 వరకు	08
4	06582	సహర్స -- యశ్వంత్‌పూర్	బుధవారం	14.10.2026 నుండి 02.12.2026 వరకు	08

రైళ్ల వివరాలు, స్టేషన్ల హాల్ట్‌లు:

1. రైలు సంఖ్య 06589 / 06590 (బెంగళూరు కంట్ -- బీదర్ -- బెంగళూరు కంట్):

స్టాప్‌లు: ఈ ప్రత్యేక రైళ్లు ఇరువైపులా ఎలహంక, హిందూపూర్, ధర్మవరం, అనంతపూర్, గుంతకల్, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయచూర్, కృష్ణ, యాద్గిర్, వాడి, షాహాబాద్, కల్బుర్గి, హుమ్నాబాద్ స్టేషన్లలో ఆగుతాయి.

కోచ్‌లు: ఈ రైళ్లలో 2ూజ, 3ూజ, స్లీపర్ (ూశ్రీవవజూవతీ), జనరల్ సెకండ్ క్లాస్ కోచ్ అందుబాటులో ఉంటాయి.

2. రైలు సంఖ్య 06581 / 06582 (యశ్వంత్‌పూర్ -- సహర్స -- యశ్వంత్‌పూర్):

స్టాప్‌లు: ఈ రైళ్లు ఇరువైపులా ఎలహంక, హిందూపూర్, ధర్మవరం, అనంతపూర్, గూటి, ధోనే, కర్నూలు సిటీ, మహబూబ్‌నగర్, కాచిగూడ, కాజీపేట, రామగుండం, బలార్షా, నాగ్‌పూర్, ఇటార్సి, పిపారియా, నర్సింగ్‌పూర్, మదన్ మహల్, కట్ని, సత్నా, మానిక్‌పూర్, ప్రయాగ్‌రాజ్ ఛిఓకి, మిర్జాపూర్, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, బక్సర్, అరా, దానాపూర్, పాట్లీపుత్ర, సోన్‌పూర్, హాజీపూర్, ముజఫర్‌పూర్, సమస్తిపూర్, హసన్‌పూర్ రోడ్, సలౌనా, ఖగారియా, మాన్సి, సిమ్రి భక్తియార్‌పూర్ స్టేషన్లలో ఆగుతాయి.

కోచ్‌లు: ఈ రైళ్లలో 1ూజ, 2ూజ, 3ూజ, స్లీపర్ (ూశ్రీవవజూవతీ), జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి.

పండుగ వేళల్లో సొంత ఊళ్లకు, ప్రయాణాలకు వెళ్లే ప్రయాణికులు ఈ ప్రత్యేక రైలు సర్వీసులను వినియోగించుకోవాలని రైల్వే శాఖ సూచించింది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com